పత్రికాప్రకటన

# 7 లక్షలకు పైగా విద్యార్థులు పెరగడం వల్లే చిక్కీల టెండరు విలువ పెరిగింది

## మధ్యాహ్న భోజన పథకం సంచాలకులు బి.మొహ్మద్ దివాన్ మైదీన్

అమరావతి,జనవరి 31 : విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు వినూత్న పథకాల వల్ల ఈ విద్యా సంవత్సరంలో 7 లక్షలకు పైగా విద్యార్థులు పెరగడం వల్లనే చిక్కీల టెండరు విలువ పెరిగిందని రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ మధ్యాహ్న భోజన పథకం సంచాలకులు బి.మొహ్మద్ దివాన్ మైదీన్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న అమ్మఒడి, జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద మరియు టాయిలెట్ మెయింటెనెన్స్ ఫండ్ తదితర పథకాల వల్ల ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య దాదాపు 43 లక్షలకు పెరిగిందన్నారు. గత విద్యా సంవత్సరంలో ఉన్న 36 లక్షల మంది విద్యార్థుకు 25 గ్రాముల వేరుశెనగ చిక్కీని మల్టీలేయర్ ప్యాకెట్ సరఫరా చేసేందుకు గాను రూ.150.66 కోట్లుగా టెండర్ కాంట్రాక్టు విలువ ఖరారైందన్నారు. అయితే ఈ విద్యా సంవత్సరంలో పెరిగిన దాదాపు 43 లక్షల మంది విద్యార్థులకు చిక్కీని మల్టీలేయర్ ప్యాకెట్ సరఫరా చేసేందుకు రవాణా ఖర్చులు మరియు 5శాతం జీఎస్టీ అదనంగా కలపడం వల్ల టెండర్ కాంట్రాక్టు విలువ రూ.183.42 కోట్లుకు పెరిగిందని ఆయన స్పష్టంచేశారు. ఈ పథకానికి సంబంధించి 100శాతం బడ్జెటును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నదని, ఇందులో కేంద్రప్రభుత్వ భాగస్వామ్యం ఏమాత్రం లేదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోని బడి ఈడు పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించడానికి మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనంతో పాటు అదనంగా వారానికి

మూడు రోజులు, రోజుకు 25 గ్రాముల వేరుశెనగ చిక్కీని విద్యార్థులకు సరఫరా చేయడం జరుగుచున్నదన్నారు.

ఈ పథకం అమల్లో భాగంగా 42.94 లక్షల మంది విద్యార్థులకు గానూ వేరుశెనగ చిక్కీలు సరఫరా చేయడానికి ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా ఆన్ లైన్ టెండర్ ప్రక్రియ నిర్వహించి, రివర్స్ యాక్షన్ ద్వారా ఎంతో పారదర్శకంగా సరఫరాదారులను ఎంపిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని దాదాపు 43 లక్షల మంది విద్యార్థులకు చిక్కీలను సరైన సమయంలో సరఫరా చేయడానికి, కాంట్రాక్టర్ల మధ్య ఆరోగ్యకరమైన పోటీ వాతావరణాన్ని నెలకొల్పి ఉత్తమమైన ధర రావడానికి 6 ప్యాకేజీల క్రింద టెండరు పిలవడం జరిగిందన్నారు. దానికి అనుగుణంగా టెండర్లలో నిబంధనలను పొందుపరచడం జరిగిందని, టెండర్ ప్రక్రియలో 6 ప్యాకేజీలకు గానూ 20 సంస్థల నుండి 62 దరఖాస్తులు వచ్చాయని, ఈ 62 దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి చివరిగా 6 ప్యాకేజీలకు 6 సంస్థలను ఎంపిక చేయడం జరిగిందన్నారు.

దరఖాస్తు చేసే సంస్థకు గత మూడేళ్ల సగటు వార్షిక టర్నోవర్లో ఏదో ఒక సంవత్సరంలో టెండర్ విలువకి సమానంగా లేదా అంతకంటే ఎక్కువ ఉండాలనే షరతు టెండర్లో పొందుపరచడం జరిగిందన్నారు. ఇది గత సంవత్సర టెండర్ ప్రక్రియలోను మరియు ఈ సంవత్సరం టెండర్ ప్రక్రియలోను కొనసాగించడం జరిగిందని, ఈ నిబంధనలలో ఎటువంటి మార్పు లేదని ఆయన తెలిపారు.

వేరుశెనగ చిక్కీ అనేది ఆహారపదార్థం కావున దానికి సంబంధించి 'ఫుడ్ సేఫ్టీ, స్టాండర్డ్ అథారటీ ఆఫ్ ఇండియా' వారి ధృవీకరణ పత్రాన్ని ప్రధానంగా పరిగణలోకి తీసుకోవడం జరిగిందని, ఎన్నిక కాబడిన 6 సంస్థలకు FASSI ధృవీకరణ పత్రంతో పాటు అదనంగా ISO

ధృవీకరణ పత్రం మరియు HACCP ధృవీకరణ పత్రం కలిగి ఉన్నట్లు గుర్తించడమైందని ఆయన తెలిపారు.

గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది టెండరు ప్రక్రియలో కూడా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ శాఖలు కాని, స్థానిక సంస్థలకు కాని, ప్రభుత్వ రంగసంస్థలకు కాని మరియు ప్రైవేటు సంస్థలకు కాని సరఫరా చేసిన అనుభవం ఉండాలనే నిబంధనను టెండరు పత్రంలో పొందుపరచడం జరిగిందన్నారు. టెండరు నిబంధనలో జీఎస్టీ రిజిస్ట్రేషన్ పత్రం మరియు గత మూడు సంవత్సరాలలో ఆదాయపు పన్ను చెల్లించిన పత్రాలు ఉండాలనే నిబంధన పొందుపరచడం జరిగిందన్నారు. దానికి అనుగుణంగానే సరఫరా సంస్థలను ఎన్నిక చేయడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. టెండరు ప్రక్రియలో పేరుశెనగ చిక్కీలను సరఫరా చేయడానికి నిజమైన తయారీదారులు/ఉత్పత్తిదారులు మాత్రమే దరఖాస్తు చేయవలెనన్న నిబంధన పొందుపరచడం జరిగిందని, ఆవిధంగా నిజమైన తయారీదారి లైసెన్సులు ఉన్న సంస్థలను ఎన్నిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

కేంద్రీయ భండార్ అనేది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన వినియోగదారుల సంస్థ అని, ఈ సంస్థకి పేరుశెనగ చిక్కీలు తయారు చేయడానికి కావలసిన సరైన యంత్ర పరికరాలు గాని, నిజమైన తయారీదారీ అనుభవం లేదని ఆయన తెలిపారు. జాతీయ వినియోగదారుల సహకార సమాఖ్య (NCCF) టెండరు ప్రక్రియకు ముందే టెండరు ప్రక్రియకు అనుగుణంగా సబ్ కాంట్రాక్టును పిలవడం వల్ల ఈ సంస్థ నిజమైన పేరుశెనగ చిక్కీ తయారుదారీ కాదని ఆయన స్పష్టంచేశారు. పేరుశెనగ చిక్కీ నిజమైన తయారీదారులు మరియు సరఫరా చేసిన అనుభవం ఉన్న సంస్థలను మాత్రమే పరిగణలోకి తీసుకుని ఎంపిక చేయడం జరిగింది ఆయన తెలిపారు.

(ప్రచార విభాగం సమాచార శాఖ అమరావతి సచివాలయం వారిచే జారీ చేయడమైనది)